ఉప్పల్‌లో చెప్పుల దొంగ

- వందకు పైగా ఇండ్లలో చోరీ
- స్థానికులకు చిక్కిన భార్యాభర్తలు
- తక్కువ ధరకు ఎర్రగడ్డలో విక్రయం

ఉప్పల్,డిసెంబర్12: నగలు, బైక్‌లు, డబ్బులు చోరీ చేస్తున్న దొంగలను చూస్తుంటాం. కానీ చెప్పులు చోరీ చేస్తూ ఓ భార్యాభర్తలు స్థానికులకు పట్టుబడ్డారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో జరిగింది. పోలీసులు,బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ వాసవీనగర్‌లో నివాసం ఉంటున్న మల్లేష్, రేణుక భార్యాభర్తలు. వీరు గతకొంతకాలంగా చెప్పులు చోరీ చేస్తున్నారు.గత రెండు నెలలుగా సుమారు వందకు పైగా ఇండ్లలో చెప్పులు చోరీ చేసినట్లు గుర్తించారు. చెప్పుల చోరీలపై నిఘాపెట్టిన కాలనీవాసులు చెప్పులు చోరీ చేస్తున్న భార్యాభర్తలను పట్టుకున్నారు. ఈ మేరకు గురువారం వారిని పోలీసులకు అప్పగించారు. చోరీ చేసిన చెప్పులను ఎర్రగడ్డలో తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కేశ్వాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వత్సలాదేవి, అధికారులు.

శామీర్‌పేట, డిసెంబర్ 12: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతిజీవన్, ఎంపీడీవో వత్సలాదేవి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ గ్రామ వికాస్ ప్రోగ్రామ్‌ను శ్రీనిధి కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఎన్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

నేరేడ్‌మెట్: తెలంగాణ మ్యాథ్స్‌ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఉత్తీర్ణమైన విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి తదితరులు

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఘట్‌కేసర్‌లో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కే రవి చంద్రన్ తదితరులు

- కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి
- ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటుచేయాలి
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.రవిచంద్రన్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 12: మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూ నియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేరవిచంద్రన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఘట్‌కేసర్ పట్టణంలోని మహిళా సంక్షేమ భవన్‌లో గురువారం జరిగిన ఘట్‌కేసర్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి రం గారెడ్డి జిల్లాలోని 51 పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేశారన్నారు. అక్కడ పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనంరూ.26వేలు ఇవ్వాలని,కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ఘట్‌కేసర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని, విలీన పంచాయతీల కార్మికులకు మున్సిపల్ విధి విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, ఈశ్వర్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ యూనియన్ కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన సమావేశం అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా లొట్టి ఈశ్వర్, అధ్యక్షులుగా సువ ర్ణ, ఉపాధ్యక్షులుగా శ్రావణి, శోభ, భూపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాంచందర్, సహాయ కార్యదర్శులుగా రాం కుమార్, గణేష్, నరేష్, కోశాధికారులుగా అరుణ, లక్ష్మి, భారతమ్మ, ఆర్గనైజర్స్ రాజు, వినయ్, ముఖ్య సలహాదారులు గాస మల్లేష్, నర్సింహ,బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డివిజన్‌లో కాలనీల అభ్యున్నతికి కృషి చేస్తా

సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, డిసెంబర్ 12: డివిజన్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని కాలనీలలో గురువారం కార్పొరేటర్ పర్యటించారు. ఈసందర్భంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తిరుమల టవర్ నుంచి శాంతిగార్డెన్స్ వరకు మంజూరు చేసిన రోడ్డు పనులు కాంట్రాక్టర్ చేయడంలేదని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించామన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, కట్ట బుచ్చన్న , విఠల్ యాదవ్, దాసరి కర్ణ, కిట్టు, సత్యం, రహీం, అదిల్, మురళి, వెంకటేష్, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 12 : వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇంతియాజ్ బేగం, చైర్మన్ మహ్మద్ ఇస్మాయిల్, నాయకులు ఎస్వీ శివకుమార్, ప్రవీణ్, రాజు యాదవ్, శ్రవణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్సార్‌లో ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్లు నియామకం

నియమితులైన సీనియర్ ప్రొఫెసర్లు

శామీర్‌పేట, డిసెంబర్ 12: నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం జనవరి 2025 నుంచి ప్రారంభమయ్యే సెమిస్టర్స్‌కు సిద్ధమవుతోందని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు అన్నారు. ఈ సందర్భంలో ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ టీవీఎస్ఎన్.ప్రసాద్, డాక్టర్ సీతారామం కాకరాలను విశ్వ విద్యాలయం చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. నల్సార్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ ఈ రెండు నియామకాలు నల్సార్ విద్యా ప్రపంచానికి రాబోయే సంవత్సరాల్లో న్యాయ శాస్త్రం, మానవ హక్కులు, పబ్లిక్ పాలసీ రంగాల్లో బోధన, పరిశోధన రంగాల వికాసానికి అభివృద్ధికి తోడు పడుతాయన్నారు. డాక్టర్ టీవీఎస్ఎన్ ప్రసాద్ మాజీ ఐఏఎస్ అధికారి, అర్థశాస్త్ర నిపుణుడు, హర్యానా రాష్ట్రానికి మాజీ చీఫ్ సెక్రటరీగా, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీగాను పని చేశారన్నారు. నల్సార్‌లో ఎకనామిక్స్, పబ్లిక్ పాలసీ బోధించే విశిష్ట ప్రొఫెసర్‌గా డిస్టింగ్ విష్డ్ ప్రొఫెసర్‌గా చేస్తారన్నారు. ప్రొఫెసర్ కాకరాల సీతారామం నల్సార్ సీనియర్ ప్రొఫెసర్‌గా రాజనీతి శాస్త్రంలో పని చేస్తారన్నారు.

అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే పూజలు

మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సునీత రాముయాదవ్

నేరేడ్‌మెట్, డిసెంబర్ 12: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవనగర్‌లో కన్యస్వాములు శ్రీరాములు యాదవ్ , మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హాజరైయ్యారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు,నాయకులు రాముయాదవ్‌తదితరులుపాల్గొన్నారు.

కాప్రా ప్రెస్‌క్లబ్‌కు వాటర్ ఫిల్టర్ బహూకరణ

కాప్రా, డిసెంబర్ 12: ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీ మణిపాల్‌రెడ్డి భర్త దివంగత లయన్ మణిపాల్‌రెడ్డి 58వ జయంతి ని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం బుధవారం కాప్రా ప్రెస్ క్లబ్‌కు రూ.12వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్‌రెడ్డి బహూకరించారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి

కుషాయిగూడలో సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్‌ను సన్మానిస్తున్న అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, డిప్యూటీ కమిషనర్ జగన్

చర్లపల్లి, డిసెంబర్ 12: గ్రేటర్‌ను చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ గ్రేటర్ హెల్త్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గొల్ల శివయ్యప్లాట్ వద్ద కెమెరా, మైక్ ఫీట్ ఏర్పాటు చేసి చెత్తను వేయకుండా మానిటర్ చేసి శుభ్రం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ విభాగం అధికారి డాక్టర్ శంకర్‌లతో కలిసి ఆయన హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా సర్కిల్ పరిధిలో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి ఆరువై సీసీ కెమెరాలు, మైకులను ఏర్పాటు చేసి చెత్త డంపు చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. చెత్త డంపు ప్రాంతాల్లో చెత్తను తొలగించి సిబ్బంది స్థానికులకు అవగాహన కల్పిస్తూ భోజనాలు చేయడం హర్షణీయమన్నారు. సర్కిల్ డిప్యూటి కమిషనర్ జగన్ మాట్లాడుతూ సర్కిల్‌లో చెత్తను ఏప్పటికప్పుడు తొలగించి చెత్త రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే శానిటేషన్ విభాగంలో సర్కిల్‌కు నెంబర్ వన్ స్థానం దక్కిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం వివిధ చెత్తపాయింట్‌ల వద్ద చెత్తను తొలగించి అవగాహన కల్పిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏ లక్ష్మి, ఆటో డ్రైవర్ హనుమన్న, సిబ్బందిని సన్మానించి చెత్త పాయింట్ వద్ద అల్పాహారం, భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఎన్‌రెడ్డి కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రాజిరెడ్డి, రాంకి విభాగం జోనల్ ఇన్‌చార్జీ వేణు, వెహికల్స్ ఇన్‌చార్జీ ఖాన్, సర్కిల్ ఇన్‌చార్జీ నవీన్‌రెడ్డి, జవాన్లు రాజన్, రామకృష్ణ, యాదగిరి, ప్రభాకర్, దశరథ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, ఎస్ఎఫ్ఏలు సునీల్, శివకృష్ణ, యాకయ్య, రాజేశ్, పద్మ, లలిత, శిరీషా, అంజలి, కోటేశ్వరి, భూలక్ష్మి, అశ్విన్, ప్రసా ద్, కుమార్, అరవింద్, నరేశ్, సాయి కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మండల మీసేవా కేంద్రాల అధ్యక్షుడిగా రాజిరెడ్డి

నియామకమైన మల్కాజిగిరి మీసేవా కేంద్రాల కమిటీ సభ్యులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 12: మల్కాజిగిరి మండల మీసేవా కేంద్రాల అధ్యక్షునిగా రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో మల్కాజిగిరి మండల పరిధిలో కొనసాగుతున్న మీసేవా కేంద్రాల యజమానులు సమావేశం జరిగింది. ఈ సమావేశం రాష్ట్ర మీసేవ కమిటి ఆదేశాల మేరకు జరిగినట్లు చెప్పారు.

నూతన అధ్యక్షునిగా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెకొండ నరేష్‌బాబు, సహాయ కార్యదర్శిగా కె. జయశ్రీ, కోశాధికారిగా మధుసూదన్, ఆర్గనైజేసింగ్ సెక్రటరిగా మల్లికార్జున్, ఈసీ సభ్యులుగా జి నవీన్. వి. అనిల్, వి. ప్రదీప్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి న్యాం జరిగేవిధంగా చూస్తామన్నారు.

మల్కాజిగిరి మండల మీసేవ నిర్వాహకుల సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కన్యాకుమారి, మాధవి, చంద్రకాంత్, ప్రమోద్, జమున, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

శామీర్‌పేట, డిసెంబర్ 12: మూడుచింతలపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అవసరం ఉన్న వారికి 33 ఆపరేషన్ల, పరీక్షల నిమిత్తం రీఫ ర్ చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డిలు ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ భాను, వైద్యులు సురేశ్, అభిషేక్, సహజ, సుహాని, మానస, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సంజయ్, శేఖర్‌బాబు, రాకేశ్, సాయిసుకేశ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో ఉచితంగా మందులను అందజేస్తున్న మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, జీపీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి.

బ్రిడ్జి నిర్మాణం కోసం ఐక్యంగా పోరాడాలి

నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న ప్రమోద్ గుప్తా తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 12: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారమే బ్రిడ్జి నిర్మాణమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు బచ్చు ప్రమోద్ గుప్తా అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షకు గురువారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో గోపాల్ దాసు, జ్ఞానేశ్వర్, సయ్యద్ అహ్మద్, నరేందర్, ఎస్ కే పాషా కూర్చున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించేందుకు గాను అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోరాడాలని కోరారు. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్ రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ఎం డీ సిరాజ్, సభ్యులు బచ్చు నాగేష్, కమలాకర్, చిన్న శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, విజయ్ గౌడ్, ఖలీల్, జహంగీర్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తా

మున్సిపల్ చైర్‌పర్సన్ పావని

ఘట్‌కేసర్‌రూరల్:ఘట్‌కేసర్ ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ప్రారంభించేలా కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ 13 సంవత్సరాల ముందు ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే నిలిచి పోవటంతో అప్పటి మంత్రి మల్లారెడ్డి సహకారంతో 60 శాతంపైగా పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవటంతో కాంట్రాక్టర్ చేతులెత్తేసి పనులు నిలిపివేసినట్లు చెప్పారు. దీంతోప్రభుత్వం ప్రతినిధులను ఒప్పించి కాంట్రాక్టర్‌తో అంగీకరింపచేసి పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. తన పదవి కాలం పూర్తి అయ్యే లోపలే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి, డిసెంబర్ 12: అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీవారిని పల్లకిలో పురవీధుల్లో భక్తులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైన్సర్, ఈఓ వీరేశం, అర్చకులు పాల్గొన్నరు.

'మన హక్కులు, మన భవిష్యత్తు, వర్తమాన సవాళ్ల'పై సదస్సు

ఉప్పల్, డిసెంబర్ 12 : ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్వ మానవ హక్కుల ప్రకటన వజ్రోత్సవం గురువారం రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 'మన హక్కులు, మన భవిష్యత్తు, వర్తమానకాల సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసానికి ప్రొ.హరగోపాల్ హాజరై ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సహజీవనం, సామాజిక న్యాయం ప్రాతిపదికన మానవ హక్కుల తీర్మానం రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.రవిప్రసాద్, సమన్వయకర్తలు పి.విజయ్‌కుమార్, జల్దా విశ్వనాథ్ కుమార్, డా.ఎన్.రాజశ్రీ, డా.సీహెచ్.సత్యనారాయణ, డా.తిరుపతయ్య, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, చంద్రసాగర్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొ.హరగోపాల్

ప్రజల సమస్య పరిష్కారం కోసం

ఎన్ని అవమానాలైనా భరిస్తా



పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 12: ఘట్‌కేసర్ మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాంరెడ్డికి సొంతపార్టీలోనే అవమానం జరిగింది. ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలనే డిమాండ్‌తో జేఏసీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా రిలే నిరాహార దీక్ష జరుగుతున్నది. దీక్షలో ప్రతి రోజూ చైర్మన్ రాంరెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో గురువారం కూడా దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అయితే పట్టణంలో రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు గాను గురువారం ఘట్‌కేసర్‌కు టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి వచ్చారు. వారు వచ్చేటప్పటికే రైతు సేవాసహకార సంఘం చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత సింగిరెడ్డి రాంరెడ్డి బాధితులతో కలిసి దీక్ష శిబిరం వద్ద ఉన్నారు. ఇది జీర్ణించుకోలేని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి దీక్షల శిబిరం వద్దకు వెళ్లకుండా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి వెళ్లారు. విషయం తెలుసుకున్న చైర్మన్ రాంరెడ్డి వారిని సంప్రదించగా పార్టీ కార్యాలయానికి రావాలని చెప్పగా బాధితులతో కలిసి రాంరెడ్డి అక్కడికి వెళ్లారు. కార్యాలయంలోకి రాంరెడ్డి వెళ్లగానే మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నావని, ప్రతిపక్ష పార్టీలు చేపట్టిన రిలేనిరాహార దీక్షలకు ఎలా సంఘీభావం చెబుతావని ఆయనపై విరుచుకుపడ్డారు. అంతటితో ఊరుకోకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నావంటూ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని ఆయనకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో రాంరెడ్డి అవమానానికి గురై అక్కడి సమావేశం నుంచి వెళ్లిపోయారు. అది జీర్ణించుకోలేని ఆయన అభిమానులు, ఇండ్లు కోల్పోతున్న బాధితులు అక్కడి నుంచి వెళ్లిపోవటంతో అందరు అక్కడి నుంచి నిష్క్రమించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి రాంరెడ్డి పార్టీలకతీతంగా సహకరిస్తే అవమానించటం పట్ల ఆయన అనుచరులు, అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలి

అల్వాల్‌లోని జడ్పీ బాలికల స్కూల్‌లో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

మల్కాజిగిరి, డిసెంబర్ 12: పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం అల్వాల్‌లోని జిల్లా పరిషత్ బాలికల స్కూల్‌లో భారతీయం సంస్కృతి పేరుతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంఈఓ రవీందర్ రాజు, హెచ్ఎం సంధ్యారాణి, బాలుర స్కూల్ హెచ్ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కీసర, డిసెంబర్ 12: ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసరకు చెందిన వెంకటరమణ (58) సెక్యూరిటీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. భార్య ఓ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తుంది. వెంకటరమణ సుమారు రూ.20 నుంచి రూ.30లక్షలు సినీ ఫిల్డ్‌లో ఖర్చుపెట్టి అప్పుల పాలయ్యాడని స్థానికుల సమచారం ద్వారా తెలిసింది. ఆయన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడి ఉండోవచ్చని స్థానికులు తెలిపారు. గురువారం అతడు పురుగుల మందు తాగాడు.అతన్ని 108 అంబులెన్స్ చికిత్స నిమిత్తం ఓ దవాఖానకు తరలించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

కీసర, డిసెంబర్ 12: సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం డిమాండ్ చేశారు. గురువారం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని సందర్శించి వారికి ఫెడరేషన్ టీయూటీఎఫ్ సంఘం నేతలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బాధ్యులు చిత్తలూరి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎన్ఆర్ఈసీ విద్యార్థి ప్రతిభ

మేడ్చల్, డిసెంబరు 12: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపింది. కళాశాలకు చెందిన సీఎస్ఈ ప్రథమ సంవత్సరం విద్యార్థిని విశ్రుత ఇటీవల పశ్చిమబెంగాల్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పాల్గొని, 69 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపల్ లోకనాథం, అధ్యాపకులు అభినందించారు.

విశ్రుతను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి తదితరులు